


EVENING EDITION
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
4 PM
www.suryaa.com
శుక్రవారం
12 జూలై 2024
పేజీలు: 02

# ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్



**ఢిల్లీ లిక్కర్ పాలసీలో అక్రమాలు జరిగినట్టు ఆరోపణలు**
**కేజ్రీవాల్‌కు రూ.100 కోట్ల లబ్ది కలిగిందన్న ఈడీ**
**బెయిల్ వచ్చినా సీబీఐ కేసుతో జైలులోనే ఢిల్లీ సీఎం**

ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఆరోపణలతో అరెస్టయిన ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు భారీ ఊరట లభించింది. శుక్రవారం ఆయనకు సర్వోన్నత న్యాయస్థానం మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసులో అనేక అంశాలపై తదుపరి విచారణ కోసం సు విస్తృత ధర్మాసనానికి బదిలీ చేసింది. తన అరెస్ట్ అక్రమంటూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌పై ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం విచారణ చేపట్టనుంది. కేజ్రీవాల్ అరెస్ట్ విషయంలో పలు అంశాలు, సెక్షన్లను పరిశీలించాల్సి ఉందని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. అంతేకాదు, ప్రజలు కేజ్రీవాల్‌ను ఎన్నుకున్నారని, ముఖ్యమంత్రిగా కొనసాగాలా? వద్దా? అనేది ఆయన ఇష్టమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఢిల్లీ మద్యం పాలసీ రూపకల్పనలో అవకతవకలకు పాల్పడ్డారని, ఈ వ్యవహారంలో కేజ్రీవాల్‌కు రూ.100 కోట్ల ముట్టాయనేది ఈడీ ప్రధాన ఆరోపణ. మనీల్యాండరింగ్ ఆరోపణలు ఎదుర్కొంటున్న ఢిల్లీ ముఖ్యమంత్రిని మార్చి 21న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అరెస్ట్ చేసింది. ఈ కేసులో గత నెల రౌజ్ అవెన్యూ కోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేయగా.. ఈడీ ఈ తీర్పును ఢిల్లీ హైకోర్టులో సవాల్ చేసింది. కింది కోర్టు తీర్పుపై స్టే విధించిన హైకోర్టు.. విచారణ తర్వాత కేజ్రీవాల్ బెయిల్‌ను రద్దు చేసింది. దీంతో ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వాస్తవానికి హైకోర్టు స్టే విధించడాన్ని సవాల్ చేయగా... తుది తీర్పు వెలువడిన తర్వాత తాము నిర్ణయం తీసుకుంటామని, ఈ విషయంలో అప్పటి వరకూ జోక్యం చేసుకోబోమని సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది. ఇక, ఢిల్లీ హైకోర్టులో వాదనలు వినిపించిన కేజ్రీవాల్ తరఫు లాయర్లు.. ప్రత్యేక కోర్టు జడ్జి అన్నీ పరిశీలించాకే బెయిలు ఇచ్చారని, రెండు వైపులా వాదనలను ఆయన సావధానంగా విన్నాకే తీర్పు చెప్పారని వివరించారు. ఈడీ కేసులో సుప్రీంకోర్టు అరవింద్ కేజ్రీవాల్‌కు బెయిల్ మంజూరు చేసినా... ఇప్పట్లో జైలు నుంచి విడుదల కావడం అసాధ్యమే. ఎందుకుంటే ఆయనను సీబీఐ కేసు వెంటాడుతోంది. సీబీఐ కేసులో కేజ్రీవాల్ ఇప్పటికే అరెస్ట్ అయ్యారు. దీంతో కేసు విచారణ జరుగుతుంది. ఈ కేసులో బెయిల్ వస్తేనే ఆయన తిహార్ జైలు నుంచి విడుదలవుతారు.


# భారతీయుడు 2 రివ్యూ




యూనివర్సల్ స్టార్ కమల్ హాసన్ హీరోగా శంకర్ దర్శకత్వంలో తెరకెక్కిన లేటెస్ట్ మూవీ 'భారతీయుడు-2'. కాగా ఈ చిత్రం ఈ రోజే విడుదల అయింది. మరి ప్రేక్షకులును ఏ మేరకు మెప్పించిందో సమీక్షలోకి వెళ్లి తెలుసుకుందాం

చిత్ర అరవిందన్ (సిద్ధార్థ్) అండ్ అతని స్నేహితులు సమాజంలోని అవినీతి పై, అన్యాయాల పై సోషల్ మీడియాలో వీడియోలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించే ప్రయత్నం చేస్తుంటారు. ఈ క్రమంలో జరిగిన కొన్ని నాటకీయ సంఘటనల నేపథ్యంలో వారంతా భారతీయుడు మళ్లీ రావాలంటూ పోస్ట్ లు పెడతారు. భారతదేశంలో అవినీతికి వ్యతిరేకంగా పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుడు సేనాపతి అలియాస్ భారతీయుడు (కమల్ హాసన్) తిరిగి ఇండియాకి వస్తాడు. దారుణమైన అవినీతి చేసిన వారిని, ప్రజల సొమ్మును దోచుకున్న కొందర్ని భారతీయుడు చంపేస్తాడు. అలాగే యువకులను మోటివేట్ చేస్తాడు. భారతీయుడు మాటలు ప్రభావం కారణంగా చిత్ర అరవిందన్ (సిద్ధార్థ్) జీవితంలో చాలా విషాదం జరుగుతుంది. దానికి కారణం భారతీయుడే అంటూ అందరూ నిందిస్తారు. అసలు ఏం జరిగింది ?, ఎందుకు సామాన్య జనం కూడా భారతీయుడు పై కోపం పెంచుకున్నారు ?, ఇంతకీ, భారతీయుడు టార్గెట్ ఏమిటి ? అనేది మిగిలిన కథ.

సమకాలీన సమాజంలో పేరుకుపోయిన అవినీతి, అన్యాయాలను ఆలోచనాత్మకంగా ఎస్టాబ్లిష్ చేస్తూ సాగిన ఈ సినిమాలో భారీ తారాగణంతో పాటు అద్భుతమైన విజువల్స్ మరియు భారీ యాక్షన్ ఎపిసోడ్స్ వంటి అంశాలు సినిమాకి స్పెషల్ ఎట్రాక్షన్ గా నిలిచాయి. సేనాపతిగా కమల్ హాసన్ ఎప్పటిలాగే తన యాక్టింగ్‌తో ఆకట్టుకున్నారు. కమల్ లుక్ అండ్ మ్యానరిజమ్స్‌తో పాటు ఆయనపై వచ్చే యాక్షన్ ఎపిసోడ్స్ కూడా చాలా బాగున్నాయి. అలాగే బ్రేకింగ్ డాగ్స్ అంటూ సాగిన యానిమేషన్ విజువల్స్ కూడా బాగున్నాయి. మొత్తానికి విజువల్ గా ఈ చిత్రం చాలా గ్రాండియర్‌గా ఉంది. చిత్ర అరవిందన్ పాత్రలో సిద్ధార్థ్ ఒదిగిపోయాడు. పైగా సిద్దార్థ్ కి స్క్రీన్ టైమ్ కూడా ఎక్కువగానే ఉంది. సకలకళ వల్లవన్ సర్గుణ పాండియన్‌గా SJ సూర్య తన పాత్రకు ప్రాణం పోశారు. సిబిఐ ప్రమోద్‌గా బాబీ సింహా ఆకట్టుకున్నాడు. దిశా పాత్రలో రకుల్ ప్రీత్ సింగ్ కూడా మెప్పించింది. నటి ప్రియా భవానీ శంకర్ తన పాత్రలో మెరిశారు. మరో కీలక పాత్రలో సముద్రఖని కూడా చాలా బాగా నటించాడు. అలాగే, వివేక్, గుల్షన్ గ్రోవర్ లతో పాటు మిగిలిన నటీనటులు కూడా తమ పాత్రలకు పూర్తి న్యాయం చేశారు. ఇక దేశంలోని అవినీతి రాజకీయ నాయకులను, అలాగే అధికారుల అక్రమాలను బహిర్గతం చేస్తూ సాగే కార్టూన్ ట్రాక్ సినిమాలో హైలైట్ గా ఉంది. మొత్తానికి భారీ విజువల్స్ తో పాటు గుడ్ ఎమోషన్స్ కూడా బాగా చూపించారు. ముఖ్యంగా సమాజంలోని లోటుపాట్లును దర్శకుడు శంకర్ చాలా బాగా చూపించారు. చివర్లో మూడో పార్ట్ కి సంబంధించి రివీల్ చేసిన షాట్స్ కూడా బాగున్నాయి. అవినీతికి వ్యతిరేకంగా పోరాడే వృద్ధ స్వాతంత్ర్య సమరయోధుడి కథ గురించి ఆల్ రెడీ భారతీయుడు చిత్రంలోనే చాలా బాగా చూపించారు. దీంతో ఈ సీక్వెల్ లో ప్లాట్ పరంగా, పాత్రల పరంగా ఫ్రెష్ నెస్ మిస్ అయ్యింది. సమకాలీన సంఘటనల ఆధారంగా సీన్స్ రాసుకున్నప్పటికీ, వాటిలో ఎలాంటి కొత్తదనం లేదు. దీంతో స్క్రీన్ ప్లే చాలా రెగ్యులర్ గా సాగుతున్న ఫీలింగ్ కలుగుతుంది. అదే విధంగా కొన్ని సన్నివేశాలు బోర్ గా సాగాయి. పైగా దేశంలోని అవినీతి రాజకీయ నాయకులను బహిర్గతం చేయడానికి చాలా సీన్స్ ను ఎస్టాబ్లిష్ చేశారు. ఆ అవినీతి గురించి అవగాహన ఉన్నదే కదా. ఆ అవినీతి పై భారతీయుడు ఏం చేస్తాడు అనేదే ఆసక్తికరంగా ఉంటుంది. కానీ, ఆ కోణంలో ఈ సినిమా ఎక్కువ సేపు సాగకపోవడం కొంత నిరాశను కలిగిస్తోంది. పైగా కమల్ హాసన్ తో పాటు ఈ మూవీలో సిద్ధార్థ్ క్యారెక్టర్ కి కూడా లెంగ్త్ ఎక్కువగా ఉండటం ఫ్యాన్స్ కి రుచించదు. అనిరుధ్ మ్యూజిక్ కూడా గొప్పగా సాగలేదు. మొత్తానికి ఈ సినిమా కొన్నిచోట్ల బోరింగ్ ప్లేతో, అవుట్ డేటెడ్ సీన్స్ తో సాగింది . టెక్నికల్ గా చూసుకుంటే సినిమాలో సాంకేతిక విభాగం వర్క్ చాలా బాగుంది. అనిరుధ్ రవిచందర్ సంగీతం సినిమాకు ప్లస్ కాలేదు. రవి వర్మన్ సినిమాటోగ్రఫీ మాత్రం సినిమాకే హైలెట్ గా నిలుస్తోంది. కొన్ని కీలక సన్నివేశాల్లో కెమెరామెన్ పనితనం చాలా బాగుంది. ఎడిటర్ ఎ. శ్రీకర్ ప్రసాద్ ఎడిటింగ్ బాగుంది. సినిమాలోని నిర్మాతలు సుభాస్కరన్ అల్లిరాజా, ఉదయనిధి స్టాలిన్ పాటించిన ప్రొడక్షన్ వాల్యూస్ అద్భుతంగా ఉన్నాయి దర్శకుడు ఎస్. శంకర్ దర్శకత్వ పరంగా మాత్రం చాలా బాగా ఆకట్టుకున్నారు. రచన పరంగా మాత్రం ఆకట్టుకోలేకపోయారు. భారీ అంచనాల మధ్యన వచ్చిన ఈ 'భారతీయుడు-2' కమల్ అభిమానులను మాత్రం ఆకట్టుకుంది. అలాగే, శంకర్ మార్క్ విజువల్స్, కమల్ హాసన్ నటన సినిమాకి ప్లస్ అయ్యాయి. అయితే, బోరింగ్ ప్లే, అవుట్ డేటెడ్ సీన్స్ అండ్ పెద్దగా కథ లేకపోవడం, మరియు కొన్ని సన్నివేశాలు రెగ్యులర్ గా సాగడం వంటి అంశాలు సినిమాకి మైనస్ పాయింట్స్ గా నిలిచాయి. ఓవరాల్ గా కమల్ తన లుక్స్ అండ్ పెర్ఫార్మెన్స్ తో తన అభిమానులను మాత్రమే అలరించారు.




## పవర్ఫుల్ టైటిల్‌తో భారతీయుడు 3 వార్ మోడ్

లోక నాయకుడు కమల్ హాసన్ హీరోగా యంగ్ హీరో సిద్ధార్థ్ ముఖ్య పాత్రలో దర్శకుడు శంకర్ తెరకెక్కించిన లేటెస్ట్ అవైటెడ్ చిత్రమే "భారతీయుడు 2". మరి తమ కల్ట్ క్లాసిక్ చిత్రం భారతీయుడు కి సీక్వెల్ గా ఎన్నో ఏళ్ల తర్వాత వచ్చిన ఈ చిత్రం అంచనాలు అందుకోవాలని అభిమానులు కోరుకుంటున్నారు. అయితే ఈ సినిమాకి కూడా మరో కొనసాగింపు చిత్రం ఉంటుంది అని ఆల్రెడీ శనకర్ అండ్ కో అనౌన్స్ చేసిన సంగతి తెలిసిందే. అలా చెప్పినట్టే భారతీయుడు 2 ఎండింగ్ లో భారతీయుడు 3 కోసం చూపించారు. అయితే భారతీయుడు 3 కి గాను ఓ పవర్ఫుల్ టైటిల్ ని శంకర్ పెట్టారు. దీనితో రాబోవు భాగం "భారతీయుడు 3 వార్ మోడ్" అని రానుంది. దీనితో పార్ట్ 3 భీకర యాక్షన్ సీక్వెన్స్ లతో ఉండబోతుంది అని చెప్పవచ్చు. మరి ఈ భారీ చిత్రాన్ని కూడా షూటింగ్ మేకర్స్ కంప్లీట్ చేయగా దీనిని ఇప్పుడు భారతీయుడు 2 కి మరో 6 నెలలు గ్యాప్ లో రిలీజ్ చేయాలని ఫిక్స్ చేశారు. మరి దీనిపై మరిన్ని డీటెయిల్స్ రావాల్సి ఉంది.



## 'సుప్రీం'కు 75 ఏళ్ల సందర్భంగా రూ.75 వెండి నాణెం

సుప్రీం కోర్టు ఏర్పడి 75 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా రూ.75 వెండినాణెం విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు కేంద్ర ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. 40 గ్రాముల బరువుండే నాణెం, 99.9 శాతం వెండితో తయారవుతుంది. ఒకవైపు అశోక స్తూపం, మరోవైపు సుప్రీం కోర్టు చిత్రాలు ఉంటాయని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.



## 'మా కోడలు వెళ్లిపోయింది'.. అన్షు మాన్ తల్లిదండ్రుల ఆవేదన

అమరవీరుడు కెప్టెన్ అన్షుమాన్ సింగ్‌కు ప్రభుత్వం ఇచ్చిన కీర్తిచక్రను తీసుకుని భార్య స్మృతి తమ ఇంటి నుంచి వెళ్లిపోయిందని ఆయన తల్లిదండ్రులు తెలిపారు. ఎక్స్‌గ్రేషియా మొత్తాన్ని కూడా 'నెక్స్ట్ ఆఫ్ కిన్'(తదుపరి సంబంధీకులు) రూల్ ప్రకారం కోడలు, ఆమె కుటుంబీకులు తీసేసుకున్నారని పేర్కొన్నారు. బిడ్డను కోల్పోయిన తమకు గోడ మీద ఫొటో తప్ప ఏమీ మిగల్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కోడలు స్పందించట్లేదని వాపోయారు.



## గొడ్డలితో దుండగుల దాడి.. పోలీసుల కాల్పులు

హైదరాబాద్‌లో కాల్పుల కలకలం రేగింది. నాంపల్లి రైల్వేస్టేషన్ సమీపంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు ప్రశ్నించారు. అందులో ఒకరు గొడ్డలితో దాడి చేయబోగా మరో వ్యక్తి రాళ్లు విసిరి తప్పించుకునే ప్రయత్నం చేశాడు. దీంతో అప్రమత్తమైన ఏఆర్ కానిస్టేబుల్ పారిపోతున్న వారిపై కాల్పులు జరిపాడు. ఇందులో రాజు అనే వ్యక్తికి గాయాలయ్యాయి. నిందితులను చైన్ స్నాచర్లుగా అనుమానిస్తున్నారు.



## ట్రంపూ వద్దు, బైడెనూ వద్దు: అమెరికన్లు


అమెరికా అధ్యక్ష బరిలో ఉన్న ఇద్దరిపైనా ఆ దేశ ప్రజలు పెదవి విరుస్తున్నారు. బైడెనూ వద్దు.. ట్రంపూ వద్దు అంటూ సర్వేలో తేల్చిచెప్పారు. ఆ నివేదిక ప్రకారం.. ట్రంప్ వస్తే ఏమవుతుందోనని పౌరులు భయపడుతున్నారు. అటు బైడెన్ పట్ల సానుకూలత ఉన్నా సమర్థమైన పాలన అందించలేరన్న అభిప్రాయం వ్యక్తమైంది. భారత సంతతిలో 46శాతం మంది మాత్రమే బైడెన్‌కు ఓటేస్తామంటున్నారు. మొత్తంగా ఓటర్లు ఇద్దర్నీ రిజెక్ట్ చేస్తుండటం గమనార్హం.



## ఇకపై స్మార్ట్ కార్డు చూపిస్తే 'జీరో' టికెట్!

మహాలక్ష్మి పథకంలో భాగంగా ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కోసం అర్హులైన మహిళలకు ప్రభుత్వం స్మార్ట్ కార్డులు అందించనుంది. ఆ కార్డులు కొత్త ఐ-టిమ్ మెషీన్లపై స్వైప్ చేసి 'జీరో' టికెట్ పొందాలి. ప్రస్తుతం మహిళలు ఆధార్ కార్డు చూపిస్తే కండక్టర్ జీరో టికెట్ ఇస్తున్నారు. మరి స్మార్ట్ కార్డులు వచ్చాక ఆధార్ కార్డు చూసి టికెట్లు జారీ చేస్తారా? లేదా? అనేది తెలియాల్సి ఉంది.

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
EVENING EDITION 4PM




## చరణ్ 16లో కన్నడ సూపర్ స్టార్
# శివ రాజ్ కుమార్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా ఇప్పుడు మావెరిక్ దర్శకుడు శంకర్ తో "గేమ్ ఛేంజర్" అనే భారీ సినిమా చేస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. అయితే ఈ చిత్రం కోసం అభిమానులు మంచి ఆసక్తిగా ఎదురు చూస్తుండగా ఈ సినిమా తర్వాత చరణ్ 16వ సినిమాపై కూడా భారీ హైప్ నెలకొంది. టాలెంటెడ్ దర్శకుడు బుచ్చిబాబు సానా చరణ్ కోసం ప్రత్యేకంగా తయారు చేసిన కథ విని అంతా షాక్ అయ్యామని శివ రాజ్ కుమార్, విజయ్ సేతుపతి రెహమాన్ లాంటి పలువురు స్టార్స్ ఈ సినిమా స్యూర్ షాట్ హిట్ అవుతుంది అని ముందే చెప్తున్నారు. అయితే ఈ చిత్రంలో కన్నడ సూపర్ స్టార్ శివ రాజ్ కుమార్ కూడా భాగం కానున్నారని ఇది వరకే కన్ఫర్మ్ అయ్యిన సంగతి తెలిసిందే. అయితే దీనిపై ఇప్పుడు అఫీషియల్ క్లారిటీ మేకర్స్ ఇచ్చేసారు. నేడు శివన్న బర్త్ డే కానుకగా అయితే ఈ భారీ సినిమాలో తాను ఉన్నట్టుగా మేకర్స్ రివీల్ చేశారు. అలాగే ఈ సినిమాతోనే శివ రాజ్ కుమార్ టాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్నారని అందుకు తమకి ఆనందంగా ఉందని చిత్ర నిర్మాణ సంస్థలు వృద్ధి సినిమాస్ మైత్రి మూవీ మేకర్స్ వారు తెలియజేసారు.




## ఫిల్మ్ ఫేర్ అవార్డ్స్‌లో ఆర్ఆర్ఆర్,
# సీతారామం హవా

ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స్ సౌత్-2023లో ఆర్ఆర్ఆర్ సినిమాకు అవార్డుల పంట పండింది. తాజాగా, 2023 సంవత్సరానికి గానూ 68వ ఫిల్మ్‌ఫేర్ సౌత్ అవార్డులను ప్రకటించారు. సౌత్ ఇండస్ట్రీలో నాలుగు భాషల్లో థియేటర్లలో విడుదలైన సినిమాలను పరిగణలోకి తీసుకుని అవార్డులు ప్రకటించగా..తెలుగులో బెస్ట్ ఫిల్మ్‌గా ఆర్ఆర్ఆర్ సినిమా ఎంపికైంది. ఈ సినిమాకు ఏకంగా ఏడు అవార్డులు దక్కాయి. దీంతోపాటు క్లాసిక్ హిట్ సీతారామం సినిమాకు 5 అవార్డులు, నక్సల్ నేపథ్యంలో వచ్చిన విరాటపర్వం సినిమాకు రెండు అవార్డ్స్ వచ్చాయి.తెలుగులో ఉత్తమ సినిమాగా ఆర్ఆర్ఆర్ ఎంపికైంది. ఉత్తమ నటులుగా రామ్ చరణ్, ఎన్టీఆర్..ఉత్తమ దర్శకుడిగా ఎస్ఎస్ రాజమౌళికి అవార్డులు వరించాయి. ఈ సినిమాలోని నాటు నాటు పాటకు గానూ కొరియోగ్రాఫర్ ప్రేమ్ రక్షిత్ బెస్ట్ కొరియోగ్రాఫర్ పురస్కారం దక్కించుకున్నారు. ఇక, బెస్ట్ ఫిల్మ్(క్రిటిక్స్)గా సీతారామం నిలిచింది. ఇందులో ఉత్తమ నటిగా హీరోయిన్ మృణాల్ ఠాకూర్,, బెస్ట్ యాక్టర్(క్రిటిక్స్)గా హీరో దుల్కర్ సల్మాన్‌కు వరించింది.
అలాగే, సపోర్టింగ్ రోల్ ఉత్తమ నటుడిగా రానా(భీమ్లా నాయక్), ఉత్తమ నటి(క్రిటిక్స్)గా సాయిపల్లివి(విరాటపర్వం), ఉత్తమ రచయితగా సిరివెన్నెల(కానున్న కల్యాణం, సీతారామం)కి అవార్డులు వరించాయి. గతంలో ఆర్ఆర్ఆర్ సినిమాకి రిలీజ్ తర్వాత నుంచి ఇప్పటికీ ఏదో ఒక అవార్డ్ వస్తూనే ఉండడం విశేషం.

### తెలుగులో 68వ ఫిల్మ్ ఫేర్ అవార్డ్స్..

ఉత్తమ సినిమా - ఆర్ఆర్ఆర్
ఉత్తమ దర్శకుడు - ఎస్ఎస్ రాజమౌళి
ఉత్తమ మూవీ(క్రిటిక్స్) - సీతారామం
ఉత్తమ నటుడు - రామ్ చరణ్ జూనియర్ ఎన్టీఆర్(ఆర్ఆర్ఆర్)
ఉత్తమ నటుడు(క్రిటిక్స్) - దుల్కర్ సల్మాన్(సీతారామం)
ఉత్తమ నటి - మృణాల్ ఠాకూర్(సీతారామం)
ఉత్తమ నటి(క్రిటిక్స్) - సాయిపల్లవి(విరాటపర్వం)
ఉత్తమ సహాయ నటుడు - రానా దగ్గుబాటి(భీమ్లా నాయక్)
ఉత్తమ సహాయ నటి - నందితా దాస్(విరాటపర్వం)
ఉత్తమ మ్యూజిక్ ఆల్బమ్ - కీరవాణి(ఆర్ఆర్ఆర్)
ఉత్తమ లిరిక్స్ - సిరివెన్నెల సీతారామశాస్త్రి(కానున్న కల్యాణం, సీతారామం)
ఉత్తమ ప్లే బ్యాక్ సింగర్(మెన్స్) - కాల భైరవ(కొమురం భీముడో - ఆర్ఆర్ఆర్)
ఉత్తమ ప్లే బ్యాక్ సింగర్(ఉమెన్స్) - చిన్మయి( ఓ ప్రేమ - సీతారామం)
ఉత్తమ కొరియోగ్రఫీ - ప్రేమ్ రక్షిత్(నాటునాటు - ఆర్ఆర్ఆర్)
ఉత్తమ ప్రొడక్షన్ డిజైన్ - సాబు సిరిల్(ఆర్ఆర్ఆర్)





## కాంగ్రెస్‌లోకి మరో ఆరుగురు
# బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు?

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చెందిన ఆరుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరనున్నట్లు వార్తలు వస్తున్నాయి. నేడు ప్రకాశ్ గౌడ్ (రాజేంద్రనగర్), రేపు అరికెపూడి గాంధీ (శేర్లింగంపల్లి) హస్తం తీర్థం పుచ్చుకోనున్నట్లు తెలుస్తోంది. వీరితో పాటు లక్ష్మారెడ్డి (ఉప్పల్), సుధీర్ రెడ్డి (ఎల్బీ నగర్), మాధవరం కృష్ణారావు (కూకట్‌పల్లి), వివేకానంద గౌడ్ (కుత్బుల్లాపూర్) కూడా కండువా మార్చుకోబోతున్నట్లు సమాచారం.



## నదిలో పడిన బస్సులు..
# 63 మంది గల్లంతు!

నేపాల్‌లోని మదన్-ఆశ్రిత్ హైవేలో ఇవాళ తెల్లవారుజామున కొండచరియలు విరిగిపడడంతో రెండు బస్సులు త్రిశూలి నదిలో పడిపోయాయి. దీంతో డ్రైవర్లతో సహా 63 మంది గల్లంతయ్యారు. ప్రస్తుతం సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోంది. ఎడతెరిపి లేని వర్షం వల్ల గాలింపు చర్యలకు ఆటంకం కలుగుతోందని అధికారులు చెబుతున్నారు. ఈ ఘటనపై ఆ దేశ పీఎం ప్రచండ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రయాణికులను వెంటనే రక్షించాలని అధికారులను ఆదేశించారు.

## స్విమ్మింగ్ పూల్‌లో విద్యుదాఘాతంతో 16 మందికి తీవ్రగాయాలు.. హైదరాబాద్‌లో ఘటన


ఆహ్లాదంగా గడుపుదామని ఫాంహౌస్‌కు వచ్చిన పలువురు ఈతకొలనులో దిగి.. ఆ నీటిలో విద్యుదాఘాతానికి గురై తీవ్రగాయాల పాలయ్యారు. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. హైదరాబాద్ శివారు జల్‌పల్లి శివారులో గురువారం సాయంత్రం ఈ ప్రమాదం చోటుచేసుకుంది. బాధితుల కథనం ప్రకారం.. హైదరాబాద్‌లోని నాంపల్లి ఆగాపురా ప్రాంతంలో నివాసముండే మూడు కుటుంబాలకు చెందిన 56 మంది ఆహ్లాదంగా గడిపేందుకు జల్‌పల్లిలోని ఫాంహౌస్‌కు గురువారం ఉదయం వెళ్లారు. సాయంత్రం సమయంలో ఫాంహౌస్‌లోని ఈతకొలనులోకి 16 మంది దిగారు. ఈత కొడుతుండగా ఆ నీటిలోకి ఒక్కసారిగా విద్యుత్ సరఫరా అవడంతో వీరంతా గాయపడ్డారు. కొలను చివరిభాగంలో ఉన్న ఆరుగురు మహిళలు, ఐదుగురు చిన్నారులు, ముగ్గురు యువకులకు గాయాలయ్యాయి. కొలను మధ్యలోనే ఉన్న పర్వేజ్(19), ఇంతియాజ్(22) రెండు నిమిషాల పాటు విద్యుదాఘాతానికి గురయ్యారు.




## సెన్సేషన్..
# 1000 కోట్ల క్లబ్ లోకి కల్కి

రెబల్ స్టార్ ప్రభాస్ ప్రధాన పాత్రలో, టాలెంటెడ్ డైరెక్టర్ నాగ్ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కిన మైథాలజీ సైన్స్ ఫిక్షన్ మూవీ కల్కి. థియేటర్లలో వరల్డ్ వైడ్ గా రిలీజైన ఈ చిత్రం ప్రేక్షకులను, అభిమానులని బాగా అలరిస్తోంది. సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లతో దూసుకు పోతుంది. ఈ చిత్రం తాజాగా 1000 కోట్ల రూపాయల క్లబ్ లో చేరింది. బాహుబలి 2 తర్వాత ప్రభాస్ మరో వెయ్యి కోట్ల రూపాయల క్లబ్ లో చేరడం విశేషం. అంతేకాక ఇండియాలోనే రెండు సార్లు వెయ్యి కోట్ల రూపాయల వసూళ్లు రాబట్టిన ఏకైక హీరో ప్రభాస్. ఈ ఎపిక్ బ్లాక్ బస్టర్ మూవీ లో దీపికా పదుకునే, దిశా పటాని, స్టార్ కమల్ హాసన్, అమితాబ్ బచ్చన్, బ్రహ్మానందం, రాజేంద్ర ప్రసాద్, శోభన, మాళవిక నాయర్, విజయ్ దేవరకొండ, దుల్కర్ సల్మాన్, అన్నా బెన్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు. సంతోష్ నారాయణన్ సంగీతం అందించిన ఈ చిత్రం మరింత వసూళ్లను రాబట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి.





## ఓటిటిలోకి వచ్చేసిన
# మహారాజ

కోలీవుడ్ వెర్సటైల్ నటుడు మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి హీరోగా దర్శకుడు నిథిలన్ స్వామినాథన్ కాంబినేషన్ లో తెరకెక్కించిన లేటెస్ట్ చిత్రం "మహారాజ". మరి ఈ సినిమా విజయ్ సేతుపతి కెరీర్ లో 50వ సినిమాగా తెరకెక్కగా అందుకు తగ్గట్టుగానే ఈ చిత్రం విజయ్ సేతుపతి కెరీర్ లో నిలిచిపోయే సినిమాగా భారీ హిట్ అయ్యింది. ఒక్క తమిళ్ లోనే కాకుండా తెలుగులో కూడా ఈ చిత్రం మంచి వసూళ్లు సాధించి విజయ్ సేతుపతి సోలో 100 కోట్ల సినిమాగా నిలిచింది. ఇక థియేటర్స్ తర్వాత ఓటిటిలో కూడా ఈ సినిమా చూద్దామని చాలా మంది వెయిట్ చేశారు. ఇక ఫైనల్ గా ఈ సినిమా అయితే ఓటిటి ఎంట్రీ ఇచ్చేసింది.




## టీడీపీవైపు చూస్తున్న
# వైసీపీ ఎమ్మెల్సీలు?

పలువురు వైసీపీ ఎమ్మెల్సీలు టీడీపీలో చేరేందుకు మంతనాలు సాగిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే టీడీపీ కీలక నేతలు, మంత్రులను కలిసి చర్చించినట్లు సమాచారం. శాసనమండలి డిప్యూటీ ఛైర్‌పర్సన్ జకియా ఖానం బుధవారం మంత్రి ఎన్ఎండీ ఫరూక్‌ని కలవడం ప్రాధాన్యం సంతరించుకుంది. మరో నలుగురు ఎమ్మెల్సీలు సైతం టీడీపీతో టచ్ ఉన్నట్లు సమాచారం. కాగా మండలిలో వైసీపీకి 38 మంది, టీడీపీకి 9, జనసేనకు ఒక ఎమ్మెల్సీ ఉన్నారు.

# దిశా నడుముపై టాటూ

దిశా పటానీ సోషల్ మీడియాలో భారీగా ఫాలోయింగ్ ఉన్న హీరోయిన్లలో ఒకరు. లోఫర్ సినిమాతో కథానాయికగా టాలీవుడ్ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఈ బ్యూటీ.. ఆ తర్వాత బాలీవుడ్ షిఫ్ట్ అయిపోయింది. దివంగత హీరో సుశాంత్ సింగ్ రాజ్ పుత్ నటించిన ఎంఎస్ ధోని చిత్రంతో బీటౌన్‌లో మంచి గుర్తింపు తెచ్చుకుంది. హిందీలో వరుస సినిమాలు చేస్తూ బిజీగా ఉన్న దిశా.. ఇక చాలా కాలం తర్వాత ఇప్పుడు కల్కి సినిమాతో మరోసారి సౌత్ అడియన్స్ ముందుకు వచ్చింది ఈ బ్యూటీ. యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్, అమితాబ్, కమల్ హాసన్, దీపికా పదుకొణె నటించిన కల్కి సినిమా పాన్ ఇండియా బాక్సాఫీస్ వద్ద కలెక్షన్స్ వర్షం కురిపిస్తుంది. విడుదలైన రెండు వారాల్లోనే రూ.900 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టి సెన్సేషన్ క్రియేట్ చేసింది. ఇక ఇప్పుడు మరో కొత్త టాటూతో కనిపించింది దిశా. ప్రభాస్ కల్కి సినిమాతో తన అనుభవాన్ని షేర్ చేస్తూ కొన్ని ఫోటోస్, వీడియోస్ పంచుకుంది దిశా పటాని. ఇందులో ఈ బ్యూటీ నడుముపై అర్థం కానీ విదేశీ భాషలో ఉన్న టాటూ కనిపించింది. ఇది చూసిన నెటిజన్స్ అసలు ఆ టాటూ అర్థమేంటనీ తెగ ఆరా తీస్తున్నారు.

